GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శుక్రవారం - డిసెంబర్ 01 - 2023 - పేజీలు - 3

అవుకు రెండో టన్నెల్‌ను ప్రారంభించిన సీఎం జగన్

టీ మీడియా, నవంబర్ 30, నంద్యాల : గాలేరు-నగరి సుజల స్రవంతిలో భాగంగా రూ.567.94 కోట్లతో అత్యాధునిక పరిజ్ఞానంతో నిర్మించిన అవుకు రెండో టన్నెల్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండో టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. అవుకు రెండో టన్నెల్ ప్రారంభోత్సవంలో భాగంగా సీఎం వైఎస్ జగన్ తాడేపల్లి నుంచి నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, గుమ్మనూరు జయరాం, డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి అవుకు రెండో టన్నెల్ వద్దకు చేరుకున్న సీఎం వైఎస్ జగన్ తొలుత అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని పరిశీలించారు. అనంతరం గోరకల్లు రిజర్వాయర్ నుంచి అవుకు రిజర్వాయర్‌కు 20వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అనంతరం రెండో టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తున్నట్లు సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు.

తెలంగాణలో ముగిసిన పోలింగ్

పలుచోట్ల ఉద్రిక్తతలు

-5గంటల వరకు 63.94 శాతం పోలింగ్

టీ మీడియా, నవంబర్ 30,హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసింది. కొన్ని చోట్ల 5గంటల లోపు క్యూలో నిల్చున్న వారిని ఓటు వేసేందుకు అనుమతించారు అధికారులు. రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ చిన్న చిన్న గొడవలు జరిగినప్పటికీ.. ఓవరాల్ గా ప్రశాంతంగా ముగిసింది తెలంగాణ పోలింగ్. 13 సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4గంటలకే పోలింగ్ ముగిసింది. సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం స్థానాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ నిర్వహించారు. 4 గంటల వరకు వరుసలో ఉన్న వారిని ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతించారు. రాష్ట్రంలో మిగతా 106 స్థానాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.5గంటల వరకు తెలంగాణ వ్యాప్తంగా 63.94 శాతం పోలింగ్ ఆదిలాబాద్ 73.58 భద్రాద్రి 66.37 హనుమకొండ 62.46 హైదరాబాద్ 39.97 జగిత్యాల 74.87 జనగాం 80.23 భూపాలపల్లి 76.10 గద్వాల్ 73.60 కామారెడ్డి 71 కరీంనగర్ 69.22 ఖమ్మం 73.77 ఆసిఫాబాద్ 71.63 మహబూబాబాద్ 77.50 మహబూబ్‌నగర్ 73.70 మంచిర్యాల 70.71 మెదక్ 80.28 మేడ్చల్ 49.25 ములుగు 75.02 నాగర కర్నూల్ 70.83 నల్గొండ 75.72 నారాయణపేట 67.70 నిర్మల్ 71.47 నిజామాబాద్ 68.30 పెద్దపల్లి 69.83 సిరిసిల్ల 71.87 రంగారెడ్డి 53.03 సంగారెడ్డి 73.83 సిద్దిపేట 77.19 సూర్యాపేట 74.88 వికారాబాద్ 69.79 వనపర్తి

72.60 వరంగల్ 73.04 యాదాద్రి 78.31 పలుచోట్ల ఉద్రిక్తతలు పాలేరు నియోజకవర్గంలోని నాయకన్‌గూడెం పోలింగ్ కేంద్రం దగ్గర మరోసారి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఉదయం బీఆర్ఎస్-కాంగ్రెస్ కార్యకర్తలు ఘర్షణకు దిగడంతో అదనపు బలగాలను రంగంలోకి దింపారు. అయితే మరోసారి రెండు వర్గాల మధ్య తోపులాట జరిగింది. పోలింగ్ కేంద్రానికి వచ్చి పరిస్థితిపై ఆరా తీశారు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సాయిపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి 100 మంది గుండాలను తీసుకొచ్చి దొంగ ఓట్లు వేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. పోలింగ్ బూత్ బయట కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు.మౌలాలిలోని పోలింగ్ బూత్‌కి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ కాంగ్రెస్ వర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు.యాదాద్రి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలింగ్ బూత్‌లోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత భర్త ప్రయత్నించడంతో కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. మహేందర్‌రెడ్డి కారుపై రాళ్లతో దాడి చేశారుమహబూబాబాద్ జిల్లాలోనూ ఉద్రిక్తత కొనసాగుతోంది. డోర్నకల్ మండలం మల్లయ్యకుంటతండాలోని 247 పోలింగ్ కేంద్రం దగ్గర బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు.వరంగల్ జిల్లా నర్సంపేట మండలం నారాయణతండాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. పోలింగ్ బూత్‌లోకి వచ్చి ప్రచారం చేస్తున్నారని రెండు పార్టీల కార్యకర్తలు పరస్పర దాడులు చేసుకున్నారు. దీంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంకేశ్వరంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు కొట్టుకున్నారు. కర్రలు, రాళ్లతో జరిగిన పరస్పర దాడిలో ఇరుపార్టీల కార్యకర్తలు గాయపడ్డారు. కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు పోలీసులు.జనగామ 244 పోలింగ్ బూత్ దగ్గర పోలింగ్ సరళిని పరిశీలిస్తుండగా బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాల కార్యకర్తలు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగింది.



ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ కే అవకాశాలు...

పోల్‌స్ట్రాట్ సంస్థ సర్వే

టీ మీడియా, నవంబర్ 30, ఛత్తీస్‌గఢ్ : లో కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరి పోరు నెలకొంది. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ ఎవరికి వారే గెలుపు తమదేనన్న ధీమాలో ఉన్నాయి. అయితే, మళ్లీ హస్తం పార్టీకే అవకాశాలున్నట్లు ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. నవంబర్ 7, 17 తేదీల్లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో రెండు విడతల్లో ఇక్కడ పోలింగ్ జరిగింది. తొలి విడతలో 20 స్థానాలు, 70 స్థానాలకు రెండో విడతలో పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో 78 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్‌లో 958 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. ఛత్తీస్‌గఢ్‌లోనూ కాంగ్రెస్, బీజేపీ మధ్య ముఖాముఖి పోరు జరిగింది. కొన్ని నియోజకవర్గాల్లో మాజీ సీఎం అజిత్ జోగి జనతా కాంగ్రెస్, %దీర్రా% ప్రభావం కూడా ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ డివిజన్‌లో అభ్యర్థులను నిలిపింది. ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ బఘేల్ కేంద్రంగా కాంగ్రెస్ ప్రచారం సాగింది. ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌తో బీజేపీ తరపున ఆయన సమీప బంధువు విజయ్ బఘేల్ తలపడ్డారు. అజిత్ జోగి జనతా కాంగ్రెస్ తరపున అమిత్ జోగి కూడా సీఎంతో తలపడ్డారు. గిరిజన జనాభా అధికంగా ఉంటే ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలో 90 స్థానాలున్నాయి. తాము తిరిగి అధికారంలోకి వస్తామని బీజేపీ కూడా గట్టి నమ్మకాన్ని వ్యక్తం చేస్తోంది. 2003 నుంచి 2018 వరకు 15 ఏళ్లు ఛత్తీస్‌గఢ్‌ను బీజేపీ పాలించింది.

సర్వేలు ఇలా..

అయితే, ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ సర్వేలు విడుదలయ్యాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ సర్వేలలో కాంగ్రెస్ %--% బీజేపీ మధ్య హోరాహోరి ఫైట్ నెలకొన్నట్లు వెల్లడించాయి. ఛత్తీస్‌గఢ్ లోని 90 స్థానాల్లో కాంగ్రెస్ 40-50, బీజేపీ 35-45, ఇతరులు 0-3 మధ్య సీట్లు వస్తాయని.. పోల్ స్ట్రాట్ సర్వే వెల్లడించింది.

రాజస్థాన్‌లో మరోసారి కాంగ్రెస్‌కు ఛాన్స్

-పోల్‌స్ట్రాట్ సంస్థ సర్వే

టీ మీడియా, నవంబర్ 30,రాజస్థాన్ : లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరి పోరు నెలకొంది. రాజస్థాన్ లో మొత్తం ఎమ్మెల్యే సీట్లు 199. గెలుపు కోసం దాటాల్సిన మేజిక్ ఫిగర్ 100. ఇక్కడ 1993 నుంచి అధికార మార్పిడి జరుగుతూ వస్తోంది. ఒకసారి బీజేపీకి, మరోసారి కాంగ్రెస్‌కు ఛాన్స్ ఇస్తున్న రాజస్థాన్ ఓటరు.. ఈసారి కూడా అదే ట్రెడిషన్‌ని కంటిన్యూ చేస్తారా.. లేదా.. అనేది సస్పెన్స్. 2018లో బొటాబొటీ మెజారిటీతో నెగ్గిన కాంగ్రెస్ పార్టీకి.. ఈసారి కూడా ఎదురీత తప్పేలా లేదంటున్నాయి ఎగ్జిట్ పోల్స్.పోల్‌స్ట్రాట్ అనే సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 39.9 శాతం ఓట్లతో 90 నుంచి 100 సీట్లు గెలుచుకోబోతోంది. బీజేపీ అంతకుమించి 41.8 శాతం ఓట్‌షేర్‌తో 100 నుంచి 110 సీట్లలో గెలవబోతోంది. సో.. రాజస్థాన్‌లో టైట్ ఫైట్ తప్పదన్నది పోల్‌స్ట్రాట్ తేల్చిన లెక్క. అటు.. 18.3 శాతం ఓట్లతో 5 నుంచి 15 సీట్లు నెగ్గబోతున్న ఇతరులు.. ఇక్కడ ప్రభుత్వ ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. 2018 రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో 13 మంది ఇండిపెండెంట్లు, ఆరుగురు బీఎస్‌పీ అభ్యర్థులు గెలిచి అసెంబ్లీకొచ్చారు.దైనిక్ భాస్కర్ సర్వే ప్రకారం బీజేపీకి గరిష్టంగా 105 సీట్లు వచ్చే ఛాన్సుంది. పి.మార్క్ సంస్థ నిర్వహించిన ఎగ్జిట్ పోల్.. బీజేపీకి 105 నుంచి 125 సీట్లు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ నంబర్ 91 దగ్గరే ఆగిపోతుందట. టైమ్స్‌నౌ-%జు+% సంయుక్తంగా నిర్వహించిన మరో సర్వే కూడా బీజేపీకి 128 సీట్లు, కాంగ్రెస్ పార్టీకి 56 నుంచి 72 సీట్లు రాబోతున్నట్టు ప్రకటించింది. ఇండియా టుడే- యాక్సిస్ మై ఇండియా సంయుక్తంగా నిర్వహించిన ఎగ్జిట్ పోల్ మాత్రం.. కాంగ్రెస్ పార్టీకి బెటర్ ప్లేస్ ఇచ్చింది. బీజేపీ కంటే ఆరు సీట్లు ఎక్కువగా గెల్చుకుని అధికారం చేజిక్కించుకోబోతోందట కాంగ్రెస్ పార్టీ.2018 ఎన్నికల్లో వెల్లడైన ఎగ్జిట్‌పోల్స్ అన్నీ దాదాపుగా కాంగ్రెస్ పార్టీవైపే మొగ్గు చూపాయి. ఫలితానికి దగ్గరగా వచ్చాయి. ఈసారి మాత్రం బీజేపీకే ఎడ్జ్ వస్తుందన్న సంకేతాలిస్తున్నాయి ఎగ్జిట్ పోల్స్. ప్రస్తుతం కాంగ్రెస్ తరపున సీఎం సీట్లో ఉన్న అశోక్ గెహ్లోట్%కా% సీఎం రేసులో ఆయనతో సమాంతరంగా పోటీ పడుతున్న సచిన్ పైలట్%కా% ఎన్నికల్లో కసిగా పోరాడారు. కానీ.. ఈసారి సీఎం సీటును కమలం పార్టీ ఎగరేసుకుపోతుందా.. ఎప్పటిలాగే రాజస్థాన్‌లో ప్రభుత్వ మార్పిడి తప్పదా..? మొత్తానికి డిసెంబర్ 3న వచ్చే రాజస్థాన్ అంతిమతీర్పుపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ పెరిగింది.

ఏడు కిలోమీటర్లు నడిచి వచ్చి... ఓట్లేసిన గిరిజనులు

టీ మీడియా, నవంబర్ 30,జైనూర్ : కొమరం భీం జిల్లా జైనుర్ మండలంలోని దబోలి పంచాయతీలో గల అటవీ ప్రాంతంలోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలైన లొద్దిగూడ గ్రామాల ప్రజలు ప్రతిసారి జరిగే ఎన్నికల పోలింగ్ రోజున ఓట్లు వేయడానికి దాదాపు ఏడు కిలోమీటర్ల వరకు కాలినడకన వచ్చి ఇబ్బందులు పడుతూ ఓట్లు వేస్తున్నారు. ఇవాళ జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కేంద్రానికి లొద్దిగూడ గ్రామాలకు చెందిన ఆదివాసి ఓటర్లు కాలినడకన వచ్చి ఓటు హక్కువినియోగించుకున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా లొద్దిగూడ గోండు, కోలం గూడలకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామాల ఆదివాసి ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆశీర్వాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కృషితో షేకు కూడా నుండి లొద్దిగూడ ఘాట్ ప్రాంతం వరకు మట్టి రోడ్డు ఎత్తు ప్రాంతాలను వెడల్పు పనులు చేయించి కనీసం నడవడానికి సౌకర్యం కలిగిందని, వాహనాలు వెళ్లడం సాధ్యం కాదని వారు తెలిపారు. తమ గ్రామాలకు అధికారులు పనుల నిమిత్తం రావాలన్నా కాలి నడకన ఇబ్బందులు పడుతూ వస్తారని తెలిపారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడే ప్రభుత్వ హయాంలోనైనా రోడ్డు సౌకర్యం కల్పించాలని తమ ఇబ్బందులను తొలగించాలని ఆదివాసి ఓటర్లు కోరారు.

బ్యాంకులో గోల్డ్ లోన్ ఆభరణాలు మాయం అనే అనుమానం..

టీ మీడియా, నవంబర్ 30,శ్రీకాకుళం: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకాకుళం జిల్లా గార బ్రాంచ్ లో ఖాతాదారులు తాకట్టు పెట్టిన గోల్డ్ వ్యవహారంలో రోజుకో ట్విస్ట్ చోటుచేసుకుంటుంది. ఈ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. గత పదిహేను రోజులుగా తమ బాంగారాన్ని విడిపించుకుందామని బ్యాంక్ కి వెళుతోన్న ఖాతాదారులకు ఏదో ఒక కారణంచెప్పి బంగారం ఇవ్వకుండా వాయిదా వేస్తూ వస్తూన్నారు బ్యాంక్ సిబ్బంది. ఈ క్రమంలోనే బ్యాంక్ లో కొదవ పెట్టిన ఖాతాదారుల బంగారం కొంత మిస్ అయిందని ప్రచారం జరిగింది. ఇది ఖాతాదారులలో అనేక అనుమానాలకు తావివ్వటంతో సోమవారం బ్యాంక్ వద్ద ఆందోళనకు దిగారు ఖాతాదారులు. డబ్బులు చెల్లించి వారి లోన్ క్లియర్ చేసి బంగారం ఇచ్చేయాలని, లేదంటే కనీసం తాము కొదవపెట్టిన బంగారాన్నైన తమకు చూపించాలని డిమాండ్ చేశారు ఖాతాదారులు. దీంతో శ్రీకాకుళం రీజనల్ మేనేజర్ రాజు కలుగజేసుకొని బ్యాంక్ లో ఉంచిన బంగారం మిస్ అయిందనే ప్రచారం వాస్తవం కాదని గోల్డ్ సేఫ్ గానే ఉందని ఖాతాదారులకు తెలిపారు. బ్యాంక్ లో ఆడిట్ అవ్వటం వల్లే ఇప్పుడు బంగారం ఇవ్వలేకపోతున్నామని డిసెంబర్ 8 నాటికి ఆడిట్ పూర్తి చేసి అనుమానం ఉన్న ఖాతాదారుల ఆభరణాలు చూపించటంతో పాటు డబ్బులు చెల్లించిన వారికి ఆభరణాలు ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు.అలా ప్రకటించి రెండు రోజులు గడిచిందో లేదో మంగళవారం గార బ్రాంచ్ కి చెందిన డిప్యూటీ మేనేజర్ ఉరిటి స్వప్న ప్రియ ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. మంగళవారం రాత్రి పాయిజన్ తాగి ఆత్మ హత్యయత్నం చేసిన స్వప్నప్రియను కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలోని హాస్పిటల్ కి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని చెప్పటంతో మెరుగైన చికిత్స కోసం ఆమెను మంగళవారం రాత్రి విశాఖలోని కార్పొరేట్ హాస్పిటల్ కు తరలించారు. ఆమె చికిత్స పొందుతూ బుదవారం ఉదయం మృతి చెందారు.బంగారం మిస్ అయిందన్న వ్యవహారంలరు 60 బ్యాగుల వరకు బంగారు ఆభరణాలు లేనట్ల ప్రచారం సాగుతోంది. వాస్తవానికి బ్యాంకు డిప్యూటీ మేనేజర్ స్వప్న ప్రియ, క్యాష్ ఇన్చార్జ్ సురేష్ లు కలిసి వారి వద్ద నున్న రెండు తాళాలును ఒకే సారి తెరిస్తే స్ట్రాంగ్ రూమ్ లోని ఆభరనాలను బయటకు తీయవచ్చు. అయితే ఇటీవల సురేష్ మూడు రోజులు పాటు శెలవు పెట్టడంతో ఆయన బాధ్యతలను వేరే ఉద్యోగికి అప్పగించగా ఆయన తోటి ఉద్యోగి అన్న నమ్మకంతో స్వప్న ప్రియకు తాళాన్ని అందజేయడంతో బంగారు ఆభరణాలుకు రెక్కలు వచ్చాయన్న వాదన ఉంది. శెలవు తరువాత విధుల్లోకి చేరిన ఉద్యోగి బంగారు ఆభరణాలు వివరాలు తెలుసుకోవడంతో అసలు దొంగతనం బయటపడిందని.. మహిళా ఉద్యోగిని నిలదీయగా.. ఆ వ్యక్తిపై ఇటీవల దాడి కూడా జరిగిందని తెలుస్తోంది.గోల్డ్ మాయం వెనుక బ్యాంకు ఉన్నతాధికారి హస్తం కూడా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యన సదరు ఉన్నతాధికారి కొత్త కారు కొనటం ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తుంది. అయితే బ్యాంక్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తమ బంగారు ఆభరణాలు తమకు ఇవ్వాలంటున్న ఖాతాదారులకు బ్యాంకులో ఆడిట్ జరుగుతుందని చెప్పటం కుంటి సాకులని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. నేరానికి పాల్పడిన అధికారుల నుండి బంగారాన్ని రికవరీ చేయటానికే ఆడిట్ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఖాతాదారులు అంటున్నారు.కొంత బంగారాన్ని రికవరీ చేశారని మిగతా బంగారాన్ని స్వంత ఖర్చులకు వాడుకోవటంతో విధిలేక స్వప్న ప్రియ ఆత్మహత్య చేసుకుని ఉంటుందని ఖాతాదారులు గుసగుసలాడుకుంటున్నారు. స్వప్న ప్రియ ఆత్మహత్య విషయం తెలిసి బుదవారం బ్యాంక్ వద్దకు వచ్చి తమ ఆవేదనను వెళ్లగక్కారు. తమకు న్యాయం

డిప్యూటీ మేనేజర్ ఆత్మహత్య

బీఆర్ఎస్ కు 25కి మించి ఒక్క సీటు కూడా పెరగదు

-టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

టీ మీడియా, నవంబర్ 30,హైదరాబాద్ : తెలంగాణలో పోలింగ్ ముగిశాక వెలువడిన ఎగ్జిట్ పోల్స్పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పారదర్శక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారను..డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ రోజు నుంచి సంబరాలు చేసుకోవచ్చు. అధికారం శాశ్వతమని కేసీఆర్ నమ్మారని, బీఆర్ఎస్ నేతలది మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ తప్పయితే డిసెంబర్ 3న క్షమాపణ చెప్తారా అంటూ బీఆర్ఎస్ నేతలకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రజలంటే బీఆర్ఎస్ నేతలకు చిన్నచూపు అని విమర్శించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయేలా కేసీఆర్ వ్యవహరించారని అన్నారు. కేసీఆర్ మాదిరిగా కాంగ్రెస్ నేతలు నిరంకుశంగా వ్యవహరించబోరని చెప్పారు. ఓడిపోతామని తెలిసినప్పుడు కేసీఆర్ నియోజకవర్గం మారతారు. బీఆర్ఎస్ పార్టీకి 25కి మించి ఒక్క సీటు కూడా పెరగదని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏర్పాటు చేయబోయే ప్రభుత్వంలో ప్రజల సమస్యలు చూపించే మీడియాకు స్వేచ్ఛ ఉంటుందని, ప్రభుత్వ పాలనలో విపక్షాలకు విలువ ఉంటుందని హామీ ఇచ్చారు. పారదర్శక ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందన్నారు. ఒక్క ఎగ్జిట్ పోల్ కూడా బీఆర్ఎస్కు అనుకూలంగా రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కామారెడ్డిలో ప్రజలు కేసీఆర్ను ఓడించబోతున్నారని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని మెచ్చుకున్నారు. శ్రీకాంతాచారి త్యాగానికి ఎన్నికల తేదీకి ఒక సంబంధం ఉందని, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడబోతున్నాయని అన్నారు.ప్రాణ త్యాగం చేయడం ద్వారా శ్రీకాంతాచారి తెలంగాణ ఉద్యమాన్ని మరో ఎత్తుకు తీసుకెళ్లాడని, శ్రీకాంతాచారికి ఘననివాళి అర్పిస్తున్నామని రేవంత్ అన్నారు..

చింతమడకలో ఓటు వేసిన
సీఎం కేసీఆర్ దంపతులు

టీ మీడియా, నవంబర్ 30, చింతమడ: తెలంగాణ ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన స్వగ్రామం చింతమడకలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ కూడా వచ్చారు. ఆమె కూడా అదే కేంద్రంలో తన ఓటు వేశారు. సీఎం కేసీఆర్ దంపతుల వెంట మంత్రి హరీష్ రావు కూడా ఉన్నారు.కొడంగల్‌లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సతీసమేతంగా ఓటుహక్కును వినియోగించు కున్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండలో ఓటేశారు. ఖమ్మం జిల్లామధిరలో సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ఓటు హక్కు వినియోగించుకున్నారు.మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లోని నందినగర్‌లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిద్దిపేటలో సతీసమేతంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు మంత్రి హరీష్‌రావు.హర్యానా గవర్నర్ దత్తాత్రేయ హైదరాబాద్ రామ్‌నగర్‌లో తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. అటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడ ఓటు హక్క ఉపయోగించుకున్నారు. ఎంపీ బండి సంజయ్ కరీంనగర్‌లో ఓటు వేశారు.జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు మై హెూం గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు. ప్రజలంతా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

దుర్గమ్మ ఆలయంలో పాము
పరుగులు తీసిన భక్తజనం

టీ మీడియా, నవంబర్ 30, విజయవాడ : విజయవాడ లోని ఇంద్రకీలాద్రిపై వెలసిన కనక దుర్గ అమ్మ వారిని ఆరాధించే యాత్రికులు కోట్లల్లో ఉన్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ ఆలయంలో ఒక్కసారిగా ఓ పాము కలకలం సృష్టించింది. దీనితో అక్కడ పని చేసే సిబ్బంది భయంతో పరుగులు తీశారు. వివరాలలోకి వెళ్తే.. విజయవాడ లోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న అమ్మవారి ఆలయం లోని స్కానింగ్ సెంటర్ టికెట్ కౌంటర్లో పాము దర్శనమించింది. కాగా ఆ పాముని చూడగానే కౌంటర్లో ఉన్న సిబ్బంది భయంతో బయటకు పరుగులు తీశారు.అనంతరం ఆలయ సిబ్బంది అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఆలయ అధికారులు పాములు పట్టే వ్యక్తిని పిలిపించారు. ఈ నేపథ్యంలో పాములు పట్టే వ్యక్తి ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఆ వ్యక్తి పాముని పట్టుకుని కొండ పైన వదులుతానని.. పాములను చంపకూడదని చెప్పారు. అనంతరం ఆ పాముని పట్టుకున్నారు. కాగా ఆ పాము విషం లేని పాము కావడం చేత అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా పాములు పెట్టె వ్యక్తి పామును పట్టుకున్నారు. అనంతరం ఆ పాముని ఆలయ ప్రాంగణానికి దూరంగా తీసుకు వెళ్లి కొండ పైన వదిలేశారు. కాగా ఒక్కసారిగా పాముని చూసేసరికి భయాందోళనకు గురయ్యామని, అయితే కొన్ని నిమిషాల్లోనే పరిస్థితి చక్కబడిందని ఆలయ సిబ్బంది తెలిపారు.

మొదటిసారి ఓటు వేసిన యువత

టీ మీడియా, నవంబర్ 30, పెబ్బేరు: పెబ్బేర్ పట్టణ కేంద్రానికి చెందిన యం. పావని, పి.తులసిలు తమకు ఓటు హక్కు వచ్చిన తర్వాత మొదటిసారి ఓటు వేసి హర్షం వ్యక్తం చేశారు. మనిషికి ఓటు చాలా విలువైనదని ఒక ఓటుతోనే రాష్ట్ర నియోజకవర్గాల భవితవ్యం ఆధారపడి ఉందని అలాంటి పవిత్రమైన ఓటును వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడల రిజిస్ట్రేషన్ ప్రారంభం
- ఎంపీడీవో శివ నాగజ్యోతి

టీ మీడియా, నవంబర్ 30, మహానంది: మహానంది మండలంలోని 15 సంవత్సరాలు నిండిన యువత ఆడుదాం ఆంధ్ర క్రీడల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీడీవో శివనాగ జ్యోతి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడల రిజిస్ట్రేషన్ ప్రారంభం అయిందని, డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3 వరకు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి నిర్వహించే క్రికెట్, వాలీబాల్, కబడ్డీ,ఖోఖో పోటీలలో పాల్గొనేవారు,1902 ఫోన్ ద్వారా, ఆన్లైన్ ద్వారా లేదా సచివాలయాలకి తమ ఆధార్ కార్డు తీసుకువెళ్లి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని 15 సంవత్సరాలు నిండిన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జన ఔషధి కేంద్రాలను పెంచే ప్రతిపాదనను ప్రారంభించిన ప్రధాని మోడీ

టీ మీడియా, నవంబర్ 30, న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా జన ఔషధి కేంద్రాల సంఖ్యను పెంచేందుకు అవసరమైన ప్రతిపాదనను ప్రధాని మోడీ గురువారం ప్రారంభించారు. సబ్సిడీ ధరలకు ఔషధాలను విక్రయించే జన ఔషధి కేంద్రాల సంఖ్యను పదివేల నుండి 24 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ' లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోడీ మాట్లాడారు. పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులందరికీ సకాలంలో అందేలా చూడటం ద్వారా ప్రభుత్వ పథకాల సఫలమయ్యేలా చూడటమే లక్ష్యంగా ఈ వికసిత్ భారత సంకల్ప్ యాత్రను చేపట్టినట్లు ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఒ) ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా దియోఘర్‌లోని ఎయిమ్స్‌లో 10,000 మైలు రాయి జన్ ఔషధి కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. అలాగే ' డ్రోన్ దీదీ యోజన' ని కూడా ప్రారంభించారు. వ్యవసాయ ప్రయోజనం కోసం రైతులకు అద్దె సేవలను అందించడానికి 2024-25 నుండి 2025-26 మధ్య కాలంలో ఎంపిక చేసిన 15,000 డ్వాక్రా బృందాలకు డ్రోన్‌లు అందించడం డ్రోన్ దీదీ యోజన లక్ష్యమని పేర్కొంది.

ఆయుర్వేదిక్ సిరప్ తాగి.. ఐదుగురు మృతి

టీ మీడియా, నవంబర్ 30, అహ్మదాబాద్: ఆయుర్వేదిక్ సిరప్ తాగి ఐదుగురు మరణించారు. మరి కొందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ ఆయుర్వేదిక్ టానిక్‌లో విషపూరిత మిథైల్ ఆల్కహాల్ ఉన్నట్లు గుర్తించారు. గుజరాత్‌లోని ఖేడా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బిలోదర గ్రామానికి చెందిన ఒక షాపు వ్యక్తి 'కల్మేఘాసవ్ %--% అసవ అరిష్టా' అన్న బ్రాండ్‌తో కూడిన ఆయుర్వేద టానిక్‌ను సుమారు 50 మందికి విక్రయించాడు. రెండు రోజుల్లో ఈ సిరప్ తాగి ఐదుగురు మరణించారు. తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రి పాలైన మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. కాగా, ఈ విషయం తెలిసిన పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఆయుర్వేదిక్ సిరప్ అమ్మిన వ్యక్తితోపాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఆయుర్వేద టానిక్ తాగిన గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రక్త నమూనాలను పరిశీలించినట్లు తెలిపారు. విషపూరితమైన మిథైల్ ఆల్కహాల్ ఆ సిరప్‌లో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

ఆర్కేపి లో ప్రశాంతంగా
ముగిసిన ఎన్నికలు

టీ మీడియా, నవంబర్ 30, రామకృష్ణాపూర్ : క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో గురువారం అన్ని పోలింగ్ కేంద్రాలలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఎన్నికల సిబ్బంది ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి విధులను నిర్వహించారు, పోలీస్ సిబ్బంది కూడా ఎలాంటి గొడవలు జరగకుండా చూడడం జరిగింది. ప్రజలు ఓటు హక్కును తమ హక్కుగా భావించి ఓటును సద్వినియోగం చేసుకున్నారు. అలాగే క్యాతనపల్లిలోని ఏడవ వార్డు లో బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్, సతీమణి రాణి అలేఖ్య తో కలిసి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ట్రాన్స్ జెండర్లు

టీ మీడియా, నవంబర్ 30, వరంగల్ :జిల్లా నియోజ వర్గంలో ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం లో పోలింగ్ డే మాకు పండగ రోజులాగా ఉంది .మాకు ఎ ప్రభుత్వాలు, ఏ పార్టీలు పట్టించుకోకపోయినా రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఈరోజు మేము ఓటు హక్కును వినియోగించు కుంటున్నామని అన్నారు.ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో మాకు ప్రత్యేకమైన స్థానం కల్పించలేదు,ఏ రాజకీయ పార్టీలు తమ సమస్యల గురించి పట్టించుకోలేదని అన్నారు వీటితో మాకు ఎటువంటి ప్రయోజనం లేకపోయినా తమ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమకున్న వజ్రాయుధం ఓటు హక్కును స్వచ్ఛందంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకున్నామని ట్రాన్స్ జెండర్లు అన్నారు..

సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి

- ఎంపీ పోచాకి వినతి పత్రం అందజేసిన జిడిఎస్ సంఘం

టీ మీడియా, నవంబర్ 30, మహానంది: తపాలాశాఖలో జిడిఎస్ లుగా విధులు నిర్వహిస్తున్న వారికి సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు.భారత తపాలా శాఖలో జిడిఎస్ లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, ఈనెల 12న నిరవధిక సమ్మె నిర్వహించేందుకు పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జిడిఎస్ సర్కిల్ సెక్రటరీ మర్రెడ్డి,జమాల్ భాష, టి వి.హరీష్,రావుఫ్ పాల్గొన్నారు.

మహానందీశ్వరునికి అన్నాభిషేకం

టీ మీడియా, నవంబర్ 30, మహానంది: మహానంది క్షేత్రంలో వెలసిన మహానందీశ్వర స్వామికి అన్నాభిషేక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పవిత్ర కార్తీక మాసంలో వచ్చినటువంటి స్వామి వారి జన్మదిన ఆరుద్ర నక్షత్ర సందర్భంగా అన్నాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని పేర్కొన్నారు. శాస్త్ర యుక్తంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దాత హరి కిషన్ దంపతులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు గంగిశెట్టి మల్లికార్జున, వేద పండితులు శాంతారావు భట్, నాగేశ్వర శర్మ, ఉప ప్రధాన అర్చకులు మరియు పాలకమండలి సభ్యుడు అర్జున్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహానంది క్షేత్రానికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ గంగా గౌరీ సమేత మరకత లింగేశ్వర స్వామి వారికి గురువారం నాడు విశేష పూజలతో అన్నాభిషేకం కార్యక్రమం ఆలయ నిర్వహకులు కె.మస్తాన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత నంద్యాలకు చెందిన మార్కెట్ ప్రసాద్,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నౌకాదళం చేతికి మూడు అత్యాధునిక నౌకలు

టీ మీడియా, నవంబర్ 30,ఢిల్లీ:భారత నౌకాదళం చేతికి యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో ఉపయోగించే అత్యాధునిక యుద్ధ నౌకలు అందాయి. కొచ్చి షిప్‌యార్డ్‌లో నిర్మిస్తున్న మొత్తం ఎనిమిది నౌకల్లో భాగంగా తయారైన మూడు షిప్‌లను నేడు ప్రారంభించారు..ఐఎన్ఎస్ మాంగ్రోల్ అని పేర్లుపెట్టారు. వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్, స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ అధిపతి సురాజ్ బెర్రీ, ఇండియన్ నేవల్ అకాడమీ కమాండంట్ పునీత్ భల్ సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్ మాట్లాడుతూ.. భారత్‌కు అద్భుతమైన నౌకానిర్మాణ వ్యవస్థఉందని పేర్కొన్నారు..మొత్తం ఎనిమిది మహె ఏఎస్‌డబ్ల్యూ నౌకలను నిర్మించేందుకు 2019లో కొచ్చిన్ షిప్‌యార్డ్ భారత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొంది. ఈ నౌకలు ఇప్పటికే నేవీలో ఉన్న అభయ్ శ్రేణి ఏఎస్‌డబ్ల్యూ కార్వెట్టీల స్థానాన్ని భర్తీ చేయనున్నాయి. ఈ కొత్త నౌకలు తీరప్రాంతాల్లో యాంటీ సబ్‌మెరైన్ ఆపరేషన్లు, సముద్రంలో మందుపాతరలను పర్యడం, నిఘా కార్యక్రమాలు చేపట్టనున్నాయి. ఈ నౌకల్లో తేలికపాటి టోర్పెడోలు, యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో వినియోగించే రాకెట్లు, మైన్స్, 30 ఎంఎం గన్స్, 12.7ఎంఎం స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్ ఉన్నాయి..ప్రతి నౌక 78 మీటర్ల పొడవు, 11.36 మీటర్ల వెడల్పుతో 896 టన్నుల బరువు ఉన్నాయి. ఇవి సముద్ర జలాల్లో అత్యధికంగా గంటకు 25 నాట్స్ (45 కిలోమీటర్లు) వేగంతో ప్రయాణించగలవు. ఒక్కసారి ప్రయాణం ప్రారంభిస్తే.. 1,800 నాటికల్ మైళ్లు వెళ్లగలవు. ఈ నౌకల్లో దేశీయంగా తయారు చేసిన సోనార్లు, సముద్రగర్భ నిఘా పరికరాలు ఉంటాయి. ఈ నౌకలో 57 మంది సిబ్బంది ఉంటారు. దేశ నౌకాశక్తికి ఇది నిదర్శనంగా నిలిచిందన్నారు. ఇక షిప్‌యార్డ్ సీఎండీ మధు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి సమస్యలను ఎదుర్కొన్నా, విదేశీ మారకద్రవ్య, ఉక్రెయిన్ యుద్ధ సమస్యలున్నా.. ఈ నౌకలను తాము నిర్ణీత ధరకే అందజేశామని పేర్కొన్నారు..

ఇద్దరు భార్యలు, 9 పిల్లలు, 6 ప్రియురాళ్లు
-లగ్జరీ లైఫ్ కోసం నేరాలు ..
-సోషల్ మీడియా స్టార్ అరెస్ట్

టీ మీడియా, నవంబర్ 30,ముంబై :ధర్మేంద్ర కుమార్ ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాత పోలీసులు నిందితుడి గురించి విచారణ చేపట్టారు. కొంత మంది వ్యక్తులకు డబ్బు రెట్టింపు పేరుతో రూ. 3 లక్షలు మోసం చేశాడని ఆరోపించారు. ముంబై లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో ఫాల్స్ సీలింగ్ తయారీలో అజీత్ విఫలమవడంతో మోసాలు చేయడం మొదలు పెట్టాడని ఎస్‌హెచ్‌వో సరోజినీనగర్ శైలేంద్ర గిరి తెలిపారు. "ముంబైలో అతను 2000లో సంగీత (40)ని వివాహం చేసుకున్నాడు. సంగీతకు అజిత్ దంపతులకు అతి సర్వత్రా వర్జయేత్ అన్నారు పెద్దలు.. మన ఆర్థిక స్తోమతకు, శక్తికి మించి భారాన్ని మోయాలంటే అది కూడా లగ్జరీ లైఫ్ ను లీడ్ చేయాలనుకుంటే ఎక్కువగా మోసం చేయడానికి తద్వారా బాగా సంపాదించానికి కొందరు అలవాటు పడతారు. అలా ఆరవ తరగతి చదువుతూ మానేసిన ఓ వ్యక్తి నేరాలుమోసాలు చేస్తూ జీవించడానికి అలవాటు పడ్డాడు. ఎందుకంటే ఇతను ఇద్దరు భార్యలు.. తొమ్మిది మంది పిల్లల సహా ఆరుగురు ప్రియురాలిని పోషిచాల్సి వచ్చింది మరి. సోషల్ మీడియా స్టార్ అజీత్ మౌర్య (41) తన భార్యలతో కలిసి సముద్ర తీరంలో న్యూఇయర్ వేడుకలను జరుపుకునేందుకు ప్లాన్ చేస్తున్నాడు.విమానంలో వెళ్లేందుకు ట్రిప్ ప్లాన్ చేస్తూ హెూటల్‌లో భోజనం చేస్తున్నాడు అజీత్ మౌర్య. అయితే బుధవారం సరోజినీనగర్ పోలీసులు అతడిని అరెస్ట్ చేయడంతో అతని ప్లాన్ ప్లాప్ అయింది. ఆరవ తరగతి డ్రాపౌట్ అయిన అజీత్, ఇద్దరు భార్యలు, తొమ్మిది మంది పిల్లలతో పాటు ఆరుగురు ప్రియురాళ్లను పోషించాలి కనుక తాను నేరాలు చేస్తున్నానని పోలీసులకు చెప్పి షాక్ ఇచ్చాడు.

అజీత్ మౌర్య సోషల్ మీడియా సైట్లలో రీల్స్ చేస్తాడు. ఎన్నో మోసాలు చేసిన అజిత్ తొమ్మిది క్రిమినల్ కేసుల్లో నేరస్తుడు. స్కీమ్‌ల వంటి నకిలీ ఫ్లోటింగ్ పోంజీలను అమలు చేయడం, నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను చెలామణి చేయడం, బీమా పథకాలతో ప్రజలను మోసం చేయడం సహా అనేక ఇతర కేసులు ఉన్నాయి.ధర్మేంద్ర కుమార్ ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన తర్వాత పోలీసులు నిందితుడి గురించి విచారణ చేపట్టారు. కొంత మంది వ్యక్తులకు డబ్బు రెట్టింపు పేరుతో రూ. 3లక్షలు మోసం చేశాడని ఆరోపించారు. ముంబై లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో ఫాల్స్ సీలింగ్ తయారీలో అజీత్ విఫలమవడంతో మోసాలు చేయడం మొదలు పెట్టాడని ఎస్‌హెచ్‌వో సరోజినీనగర్ శైలేంద్ర గిరి తెలిపారు. "ముంబైలో అతను 2000లో సంగీత (40)ని వివాహం చేసుకున్నాడు. సంగీతకు అజిత్ దంపతులకు ఏడుగురు పిల్లలు. 2010లో ఉద్యోగం పోగొట్టుకున్నాడు. దీంతో భార్య పిల్లల్తో గోండాలోని తన గ్రామానికి తిరిగి వచ్చాడు. అయితే ఇక్కడ కూడా అతనికి మంచి ఉద్యోగం దొరకలేదు అని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత, అతను నేరాలు చేయడం మొదలు పెట్టాడు. 2016లో దొంగతనం, ఆక్రమణలపై గోండాలో అతనిపై మొదటి కేసు నమోదు అయింది. అలా మొదలైన నేర చరిత్ర.. అజీత్ మళ్ళీ వెనుదిరిగి చూడలేదు.

రూ. 250 కోట్ల మనీలాండరింగ్ కేసులో ఈడి సోదాలు

టీ మీడియా, నవంబర్ 30, శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని ఆరు ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) గురువారం సోదాలు చేపట్టింది. రూ. 250 కోట్ల అక్రమ నగదులావాదేవీల కుంభకోణం కేసులో జెకె స్టేట్ కార్పోరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ చైర్మన్ సహా పలువురి నివాసాల్లో సోదాలు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసు జెకె బ్యాంకుకు సంబంధించినదని, రివర్ జీలం కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ పేరుతో ఈ కుంభకోణం జరిగినట్లు అధికారులు తెలిపారు. పిఎంఎల్ఎ చట్టం కింద ఫెడరల్ ప్రోబ్ ఏజన్సీ (ఎఫ్‌పిఎ) ఆదేశాలతో శ్రీనగర్‌లోని ఈడి అధికారులు ఈ సోదాలు చేపట్టారు. ఈ కేసులో నకిలీ హౌసింగ్ సొసైటీ చైర్మన్ హిలాల్ ఎ మిర్, అప్పటి జెకె అండ్ స్టేట్ కో ఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ మొహమ్మద్ షఫీ దార్ మరియు ఇతరులపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) ఇప్పటికే చార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

కుంభకోణం వివరాలు :

ఎసిబి నివేదిక ప్రకారం.. శాటిలైట్ టౌన్‌షిప్ నిర్మాణం కోసం శ్రీనగర్ శివార్లలో 37.5 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడానికి రూ. 300 కోట్లు ఆర్థిక సాయం అందించేలా జెకె కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ మిర్ సెక్రటరీ కో ఆపరేటివ్స్, అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కో- ఆపరేటివ్ సొసైటీస్‌కి ఓ దరఖాస్తు సమర్పించారు. జెకె సహకార సంఘాల రిజిస్ట్రార్ ఈ దరఖాస్తును ఆమోదించారు. శ్రీనగర్‌లోని జెకె కో ఆపరేటివ్ బ్యాంక్ (బ్యాలెన్స్ షీట్, లాభనష్టాలు, వ్యాపారం సొసైటీ నిర్విహిస్తున్న కార్యకలాపాలు, పాన్ నెంబర్, ఆదాయపు పన్ను రిటర్న్, బోర్డు తీర్మానాలు, నిర్మాణ వివరాలు) వంటి కనీస నిబంధనలు పాటించకుండా రూ. 223 కోట్లు రుణాన్ని మంజూరు చేసింది. రివర్ జీలం కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ జమ్ముకాశ్మీర్‌లోని రిజిస్ట్రార్ కో- ఆపరేటివ్ సొసైటీలో కూడా నమోదు చేయించలేదని, రుణం కోసం దార్, మిర్ ఇతరులు నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలను తయారు చేసినట్లు విచారణలో తేలింది. రుణం మొత్తాన్ని భూయజమానుల ఖాతాల్లోకి జమ చేసినా భూమిని బ్యాంకులో తనఖా పెట్టలేదని అన్నారు.

కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు
ఏడుగురు కార్మికులు మృతి

టీ మీడియా, నవంబర్ 30, అహ్మదాబాద్: కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. మంటల్లో కాలి ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. మరో 27 మంది కార్మికులకు కాలిన గాయాలయ్యాయి. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. ఏథర్ ఇండస్ట్రీస్‌లో బుధవారం తెల్లవారుజామున కెమికల్ స్టోరేజీ ట్యాంకులో మంటలు చెలరేగాయి. దీంతో భారీగా పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులు పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరికొందరు అదృశ్యమయ్యారు. కాగా, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన తర్వాత అదృశ్యమైన కార్మికుల కోసం గురువారం వెతికారు. ఈ నేపథ్యంలో ఏడుగురు కార్మికులు కాలి బూడిదిగా మారినట్లు గుర్తించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపారు. గుజరాత్‌లోని అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తల్లో ఒకరు, 1.3 మిలియన్ డాలర్ల సంపద ఉన్న అశ్విన్ దేశాయ్‌కు చెందిన కంపెనీగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

టీ మీడియా, నవంబర్ 30, హైదరాబాద్ : తెలంగాణ గడ్డ ఉద్యమాల గడ్డ, చైతన్యవంతమైన గడ్డ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పింక్ వేవ్ కనిపిస్తోందని అన్నారు. గురువారం జుబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ చరిత్ర స్రుష్టిస్తుందన్నారు. హ్యాట్రిక్ సీఎంగా సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులతోపాటు ఎమ్మెల్సీ కవిత అవిశ్రాంతంగా ప్రచారం చేశారు. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల తరపున భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో ఉద్రిక్తత

టీ మీడియా, నవంబర్ 30,హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. పట్టణ ప్రాంతాల్లో మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమంగా ఊపందుకోనుంది. ఇక ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్ద దాడులకు తెగబడుతున్నారు. నర్సాపూర్, జనగాం సహా పలు నియోజకవర్గాల్లో ఘర్షణలతో ఉద్రిక్తత నెలకొంది. ఇక రాజేంద్రనగర్ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ కార్యకర్తలు రెచ్చిపోయారు. పోలింగ్ కేంద్రం సమీపంలో టేబుల్, కుర్చీలు పడేసి దుర్భాషలాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించడంతో కలకలం రేగింది. మణికొండలోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఉదయం 11 గంటల వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 20.64 శాతం పోలింగ్ నమోదైంది. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెరగాలని సీఈవో వికాస్ రాజ్ పేర్కొన్నారు.పోలింగ్ సందర్భంగా దాడులపై ఫిర్యాదులు అందాయని చెప్పారు.

పెబ్బేరులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఓటు హక్కును వినియోగించుకున్న పాత్రికేయులు

టీ మీడియా, నవంబర్ 30, పెబ్బేరు: పెబ్బేరు పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దాదాపుగా 72% శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణ కేంద్రంలో పాత్రికేయులు తమ ఓటు హక్కును విని యోగించుకుని హర్షం వ్యక్తం చేశారు.

పోలింగ్ బూత్ వద్ద అత్యుత్సాహం ప్రదర్శించిన సిఐ

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో : మణిగిల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్గా ప్రవర్తించడంపై ఆగ్రహించిన గ్రామస్తులు.రెండు గంటల పాటు పోలింగ్ కేంద్రంలో హల్చల్ చేసిన సీఐ.బీఆర్ఎస్ కార్యకర్తలకు వత్తాసు పలుకుతూ కాంగ్రెస్ కార్యకర్తలను బయటికి వెళ్లి పోవాలంటే తరిమికొట్టిన సీఐ. గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ ప్రజలు తిరగబడడంతో పోలింగ్ బూత్ నుంచి సీఐ వెళ్లిపోయారు.

ఓటు హక్కును వినియోగించుకున్న టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు

- ఖాదర్ భాషా

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10సీ సెక్షన్ వనపర్తి పోలింగ్ కేంద్రంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ ప్రసాద్ హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ

- రక్షిత కె మూర్తి

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణం మర్రికుంటలోని 165వ పోలింగ్ కేంద్రంలో తన ఓటును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు వజ్రాయుధం అని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వారు నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి సహకారించాలని కోరారు.

ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

- తేజస్ నందాలాల్ పవార్

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఎలక్షన్లో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ వనపర్తి జిల్లా కేంద్రంలోని 165 వ పోలింగ్ బూతులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న

- ప్రధాన పార్టీల అభ్యర్థులు నిరంజన్ రెడ్డి, మెగారెడ్డి, అనుజ్ఞ రెడ్డి

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గంలో పోటీలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాన్గల్ రహదారిలోని బాలికల ఉన్నత పాఠశాలలోని 119 బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వారి సతీమణి సింగిరెడ్డి వాసంతి . వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.తన సొంత ఊరు పెద్దమందడి మండలం మంగంపల్లిలో 66వ పోలింగ్ కేంద్రంలో మొదటి ఓటు వేశారు. కేటీఆర్ నగర్ ఎంఈఓ కార్యాలయంలో వనపర్తి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న - స్వతంత్ర అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో :వనపర్తి నియోజ3కవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి తన ఓటును ఎంబి ప్రైమరీ స్కూల్ హరిజనవాడలో తన సతీమణి సంధ్య కలిసి వినియోగించుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్

- సూరగౌని శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని సత్యసాయి విద్యా విహార్ పాఠశాలలో గురువారం శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చంద్రబాబు పిటిషన్ పై విచారణను వాయిదా

- సుప్రీంకోర్టు

టీ మీడియా, నవంబర్ 30, అమరావతి : ఏపీ ఫైబర్ నెట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముదస్తు బెయిల్ పిటిషన్ పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్ ను జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదీల ధర్మాసంన విచారించింది. తదుపరి విచారణను డిసెంబర్ 12వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పిటిషన్ ను విచారిస్తామని, అంతవరకు చంద్రబాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది

దళితులపై అగని దాడులు

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో దళితులపై దాడులకు, దళిత మహిళలపై అత్యాచారాలకు అంతు లేదు. రాష్ట్రంలో 15 శాతంగా ఉన్న దళితులపై జరిగే నేరాలు సగటున 25% నుండి 30% మధ్య ఉన్నట్లు యన్.సి.ఆర్.బి. తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణలోని దాదాపు 66 గ్రామాల్లో దళితులపై దౌర్జన్యాలు ఎక్కువగా జరుగుతున్నట్లు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి తెలిపారు. నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యధిక గ్రామాలు దళితులపై దాడులు జరుగుతున్న, జరిగే అవకాశం ఉన్న గ్రామాల జాబితాలో ఉన్నాయని సంబందిత మంత్రి చెప్పినారు. 2014-2021 సంవత్సరాల మధ్య భా.రా.స. ప్రభుత్వ కాలంలో దళితులపై 12,643 దౌర్జన్య సంఘటనలు జరిగాయని, అవి ఏటికేడు పెగుతున్నాయని 2014లో 1427 కేసులు 2-3 2019 55 16908 20215 1772 5 ? పెరిగినట్లు ఎన్.సి.ఆర్.బి. గణాంకాల ద్వారా తెలుస్తున్నది. రికార్డులకెక్కని సంఘటనలు మరెన్నో !

పెద్దపల్లి జిల్లాలో 53 సంవత్సరాల శీలం రంగయ్య లాకప్డెత్ కేసు, మహబూబ్ గర్ జిల్లాలో తన వ్యవసాయ భూమి నుంచి అక్రమంగా ఇసుక తవ్వి తీసుకపోవటాన్ని అడ్డుకున్న జి. నరసయ్య అనే దళిత రైతును చంపిన సంఘటన, ఆర్మూర్ లో దళిత నాయకుడు తలారి సత్యం హత్య, ఆదిలాబాద్ జిల్లా సారంగపూర్ మండల కేంద్రంలో దళిత యువతిపై సామూహిక అత్యాచారం, కె.టి.ఆర్. నియోజకవర్గం నేరెళ్ల గ్రామంలో ఇసుక మాఫియా లారీ క్రింద నలిగిపోయిన భూమయ్య (60) మరణానికి (2017 జులై) వ్యతిరేకంగా నిలబడిన పలు గ్రామాల దళితులపై పోలీసు చిత్రహింసలు, నిర్బందం మొదలుకొని మరియమ్మ సహా తొమ్మిది లాకప్ మరణాలు దళితులపై జరుగుతున్న దారుణాలకు కొన్ని ఉదాహరణలు. ఇవన్నీ మరిచిపోక ముందే, సి. ఎం. కె.సి.ఆర్. ఇలాకా అయిన గజ్వేల్ నియోజకవర్గంలోని జగదేవప్పూర్ మండలం 09:16 తిమ్మాపూర్ గ్రామంలో గత నెలలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లోసహపంక్తి భోజనాల్లో దళిత కుటుంబాలను రానివ్వకపోవటం, క్షవరం చేయించు కొనేందుకు వచ్చిన దళితుల్ని సెలూన్ల నుండి వెళ్ళగొట్టడటం వంటి దుశ్చర్యలు ఇంకా కొనసాగుతున్నాయంటే దళితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష వైఖరి స్పష్టమౌతున్నది.

దేశంలోని ఇతర రాష్ట్రాలలో దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలు గమనిస్తే, 1991-2021 మధ్య కాలంలో దళితులపై 7 లక్షల దౌర్జన్యాలు జరిగినట్లు అధికారిక లెక్కలు చెపుతున్నాయి. ప్రతి 12 నిమిషాలలో దౌర్జన్యం, ప్రతి రోజు ఆరుగురు దళిత మహిళలపై అత్యాచారం జరుగుతున్నాయి. 2019-2021 మధ్య దేశంలోని దళితులపై దారుణాలు 45,961 నుండి 50,900కు 11 శాతం పెరిగినాయని యన్.సి.ఆర్.బి. రికార్డుల ద్వారా తెలుస్తున్నది. బిజెపి పాలిత హర్యాణ (50%), ఉత్తరాఖండ్ (46%), మధ్యప్రదేశ్ (36%), గోవా (33%) సహా ఉత్తర భారతంలో దళితులపై దౌర్జన్యాలు జాతీయ సగటు (11%) కన్న చాలా ఎక్కువ శాతంలో పెరిగాయి. దళితుల జనాభాతో పోల్చినప్పుడు మధ్యప్రదేశ్లో అత్యధికంగా 63.6 శాతం దౌర్జన్యాలు నమోదయింది. కాంగ్రెస్ పాలిత రాజస్థాన్లో ఇది 61.6శాతం. తెలంగాణ 32.6శాతం దారుణాలతో నాల్గవ స్థానంలో ఉన్నది. దళితునిగా తాను అనుభవించిన వివక్ష, అవమానాలు తన జాతి వారు అనుభవించకూడదని తన మాటలు, చేతలు రచనల ద్వారా దళితుల అభ్యున్నతికి నిరంతరం పరితపించిన డా? అంబేద్కర్ దళితుల సాధికారత అంటే తమకు తాము వారు తమ కనీస మానవ హక్కులు నిర్భయంగా పోరాడి సాధించుకోవటమే అన్నారు. సమాజంలోని మిగతా వర్గాలతో పాటే తమకు ఆర్థిక, రాజకీయ, సామాజిక, సైద్ధాంతిక, విద్యాపరమైన సమాన హక్కులు ఉంటాయని, ఉండాలని దళితులు గుర్తించాలని వాటిని సాధించుకునేందుకు శక్తివంతం, చురుకైన సంఘ బలం సమకూర్చుకోవాలని అంబేద్కర్ అభిలషించాడు. వీటన్నింటిలో రాజకీయ అధికారం అతి ముఖ్యమైనదన్నాడు.

అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాలు పెట్టటంతో దళితులకు సాధికారత రాదు, అందుకు ఆయన నడిచిన మార్గంలో దళితుల నిజమైన అభివృద్ధి, సంక్షేమం జరగాలి. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో దళితుల కోసం అమలు చేసిన పలు పథకాలు దళితులను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకోటానికి ప్రారంభించినవే తప్ప దళితుల సంక్షేమం, అభ్యున్నతిపై చిత్తశుద్ధితో ఎంత మాత్రం కాదని అవి అమలు జరుగుతున్న తీరు, అందులోని లోపాలు, ప్రభుత్వ నిర్లక్ష్యం చూస్తుంటే స్పష్టంగా రుజువవుతున్నది. ఈ తొమ్మిది సంవత్సరాల్లో దళితుల జీవితాల్లో, దళిత వాడల్లో ఎట్లాంటి చెప్పుకోదగిన మార్పు రాలేదు. దళితుల కోసం అమలు చేసిన, చేస్తున్న పథకాలు, వారు సాధించిన అభివృద్ధి గురించి ప్రభుత్వం స్వతంత్ర సంస్థతో నిష్పాక్షిక అధ్యయనం చేయించి శ్వేత పత్రం విడుదల చేయాలి. ప్రతిపక్షాలు, దళిత సంఘాలు, పౌర సమాజం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ సైదమ్మ పై దాడి చేసి ఆమె ట్రాక్టర్ ని ఎత్తుకెళ్లిన నిందితులు బుక్క ఆనందు, సునీత, అరుణమ్మ, శంకర్, సాయి లను శిక్షించి తన ట్రాక్టర్ ని తనకు వేంటనే అప్పజెప్పాలని గత 50 రోజులుగా శ్రీరంగాపూర్ మండలం కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ స్పందించని అధికారులు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓట్లకు సీట్లకు ఓట్లకు కుదించి చిన్న సమస్యలు కూడా పరిష్కరించకుండా పోరాటాల ద్వారా తెచ్చుకున్న తెలంగాణలో పోరాటాలను అవమాన పరుస్తున్నారు. ఇప్పటికైనా ఆమె ట్రాక్టర్ ను ఆమెకు వెంటనే అప్పజెప్పిలని ఈ గోవిందు (కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి) ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తుంది.దళిత నాయకులు, మేధావులారా! రాజకీయ రిజర్వేషన్ల ద్వారా దక్కిన ఎం.పి.లు, ఎమ్మేల్యేలు, స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులుగా ఉండడంతోనే సంతృప్తి చెందుతారా? బుద్ధుని ఆలోచనలు, అంబేద్కర్ భావాలు కలగలిపి బోధించు, సమీకరించు, పోరాడు అనే బాటలో నడుస్తారా ఆలోచించండి.

బీఆర్ఎస్, కాగ్రెస్ నేతల ఘర్షణ..

-పరస్పర ఆరోపణలు

టీ మీడియా, నవంబర్ 30, హైదరాబాద్: ఓట్ల పండుగ కొనసాగుతోంది. పండుగ అంటూ ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. మరి ఓట్ల పండుగ అంటే వాడీ వేడీగా గొడవలు,తోపులాటలు,ఘర్షణలు, కేసులు వంటి హాట్ హాట్ వాతావరణం ఉంటుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో అదే కనిపిస్తోంది.చింతమడకలో సీఎం కేసీఆర్ తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణలో ఓట్ల పండుగ కొనసాగుతోంది. పండుగ అంటూ ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. మరి ఓట్ల పండుగ అంటే వాడీ వేడీగా గొడవలు, తోపులాటలు, ఘర్షణలు, కేసులు వంటి హాట్ హాట్ వాతావరణం ఉంటుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో అదే కనిపిస్తోంది. మూడోసారి విజయం సాధించాలని గులాబీ దళం.. గులాబీ కోటలు బద్దలు కొట్టి ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తామని కాంగ్రెస్ పార్టీల మధ్య ఈ వాడీ వేడీ వాతావరణం కొనసాగుతోంది. దీంట్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గొడవలతో వాతావరణం ఉద్రిక్తతగా మారింది. ఎక్కువ ప్రాంతాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు, కార్యకర్తల మధ్యే ఈ గొడవ జరుగుతుంటం గమనించాల్సిన విషయం.ఎందుకంటే బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటే అని.. ఆ రెండు పార్టీలు బయటకు విమర్శలు.. చాటున సహకారాలు చేసుకుంటున్నాయంటూ కాంగ్రెస్ నేతలు పదే పదే విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న గొడవలు బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల మధ్యే జరుగుతోంది. దీంట్లో ప్రధానంగా గులాబీ బాస్ కేసీఆర్, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పోటీలో ఉన్నా కామారెడ్డిలో గొడవలు ఘర్షణకు దారి తీశాయి. రేవంత్ రెడ్డి సోదరుడి కొండల్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు గొడవకు దిగారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కొండల్ రెడ్డి వాహనాన్ని తీసుకెళ్లిపోయారని ఆయన ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉంటే అచ్చంపేటలలో కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య గొడవ తీవ్రస్థాయికి వెళ్లింది. అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఖానాపూర్ లో కూడా అలాంటి గొడవే జరిగింది. ఇక జనగామలో కూడా అదే తీరు. బీఆర్ఎస్ నేతలు ఓటర్లను ప్రలోభపెడుతున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. జనగామలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతలతో పాటు సీపీఎం,బీజేపీ నేతల హద్య ఘర్షణ చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా సాతాపూర్ పోలింగ్ కేంద్రం వద్ద కూడా ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో పోలీసులు కల్పించుకుని ఎక్కడిక్కడ గొడవల్ని సద్దుబాటు చేస్తున్నారు. అటు అధికార పార్టీ%్రా% ఇటు అధికారంలోకి వస్తామంటున్న పార్టీ ఇలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్యే ఎక్కువగా ఘర్షణలు జరుగుతుండటం గమనించాల్సిన విషయం.

ఓటర్లకు ధన్యవాదాలు : మంత్రి

టీ మీడియా, నవంబర్ 30, వనపర్తి బ్యూరో : ఏ ప్రజాస్వామ్య సమాజంలోనైనా ఓటు హక్కు అనేది ప్రాథమిక హక్కు. ఇది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. పౌరులు తమను ఎవరు పరిపాలించాలో చెప్పడానికి వీలు కల్పిస్తుంది. ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదు, బాధ్యత.,ఎందుకంటే ఇది పౌరులందరి వాణిని వినిపించేలా వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించేలా చేస్తుంది.ఓటు హక్కు అనేది ఒక ప్రత్యేక హక్కు మాత్రమే కాదు, మానవ ప్రాథమిక హక్కు. ఇది యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (1948) పౌర రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడిక (1966) ద్వారా రక్షించబడింది. రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల సందర్భంగా ఈ రోజు జరిగిన పోలింగ్ లో వనపర్తి నియోజకవర్గంలో ఓటుహక్కు వినియోగించుకున్న ప్రతి ఓటరుకు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ''రెండేళ్ల తర్వాత సుశీల (30) అనే యువతితో పరిచయం ఏర్పడింది.. మోసం చేయడానికి కొత్త మార్గాలను ఎంచుకున్నాడు. నకిలీ కరెన్సీ నోట్లను చలామణి చేయడం, స్కీమ్‌ల వంటి ఫ్లోటింగ్ పోంజీలను ప్రారంభించాడు.. అని సీనియర్ క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది తెలిపారు. తర్వాత ఈ ఇద్దరు.. మరికొందరితో కలిసి నేరాల సంఖ్యను పెంచారు. 2019లో అజిత్ సుశీలను పెళ్లాడాడు. అప్పటి నుంచి అజిత్ .. రాజులా జీవించడం ప్రారంభించాడు.. సుశీల ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చింది.

కాలక్రమంలో అజిత్ రెండు ఇళ్లను నిర్మించాడు. ఒకటి మొదటి భార్య సంగీత నివాసం.. మరొకటి సుశీల ఆమె పిల్లల కోసం. అయినప్పటికీ అజిత్ అద్దెకు తీసుకున్న ఇంట్లోనే నివసిస్తున్న విషయం పోలీసుల విచారణలో వెల్లడైంది. అజిత్ తన భార్యలిద్దరికి విలాసవంతమైన జీవితాన్నికల్పిస్తున్నాడు. తాను నేరాలతో 'దోపిడీ' చేసిన డబ్బులను ఇద్దరి భార్యలకు సమానంగా పంపిణీ చేస్తాడు.పోలీసులు అతని కాల్ డేటా ఆధారంగా అజీత్‌కు ఆరుగురు ప్రియురాళ్లు ఉన్నారని.. వారిని దూర ప్రయాణాలకు తీసుకెళ్లేవాడని గుర్తించారు. యువతులను అజిత్ తన సోషల్ మీడియా ద్వారా ఆకర్షించి వారిని తన వలలో వేసుకునేవాడని పోలీసులు చెప్పారు.

ఎగ్జిట్ పోల్స్ చూసి

కంగారు పడొద్దు..విజయం మనదే..

- మంత్రి కేటీఆర్

టీ మీడియా, నవంబర్ 30, హైదరాబాద్ : ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చూసి కంగారు పడాల్సిన పని లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ అధికారం బీఆర్ఎస్ పార్టీదేనని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ' ఈరకమైన ఎగ్జిట్ పోల్స్‌ను గతంలోనూ చూశాం. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని నిరూపించడం మాకు కొత్తేమీ కాదు. డిసెంబర్ 3న 70కి పైగా స్థానాలతో విజయం సాధిస్తాం. ఎగ్జిట్ పోల్స్‌ను చూసి కంగారు పడాల్సిన అవసరం లేదు. కొన్ని మీడియా సంస్థలు సర్వేలు చేయకుండా.. ఏదో 200 మందిని అడిగినట్టు చేసి.. దాన్ని గొప్పగా చేసి చూపిస్తారు. గతంలో 5 మీడియా సంస్థలు సర్వేలు చేస్తే.. అందులో ఒక్కటే నిజమైంది.' అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజలు ఇంకా లైన్‌లో ఉండి ఓట్లు వేస్తూనే ఉన్నారని.. అప్పుడే ఎగ్జిట్ పోల్స్ వెల్లడించడటమేంటని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. అస్సలు ఏ లాజిక్‌తో ఎగ్జిట్ పోల్స్ ఇస్తున్నారో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తుందని అన్నారు. ఒకవేళ డిసెంబర్ 3న ఎగ్జిట్ పోల్స్ తప్పు అయితే.. తప్పు జరిగిందని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెబుతారా? అని ఎగ్జిట్ పోల్స్ ప్రచురించిన మీడియా సంస్థలను ప్రశ్నించారు. ఎవ్వరూ కన్ఫ్యూజన్ కావద్దని.. వందకు 100 శాతం అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు. గత 90 రోజులుగా కష్టపడ్డ మా కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గంట, గంటన్నర సేపు పోలింగ్ జరిగేది ఉందని.. 70కి పైగా స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ఇంకా పోలింగ్ శాతం తేలలేదని.. ఫైనల్ పోలింగ్ ఎంత జరిగిందనేది రేపు ఉదయం తేలుతుందని తెలిపారు. ఎంత పోలింగ్ అయ్యింది.. ఎక్కడ ఎంత అయ్యింది.. ఏ నియోజకవర్గంలో ఎంత అయ్యిందనేది అనాలసిస్ చేసుకోవచ్చని అన్నారు.